## నేను ఎందుకు చేయాలి మరియు ఆన్ లైన్ వాంగ్మూలములను నేను ఎలా వాడుకోగలను?

## ఎందుకు?

1. ప్రతి విద్యార్థికి మరియు అతని/ఆమె తల్లితండ్రులు మొదటిసారి చేరినప్పుడు మరియు ప్రతి సంవత్సరము సంవత్సర రిజిస్ట్రేషన్ అప్పుడు ఒక రాగింగ్ వ్యతిరేక వాంగ్మూలమును సబ్మిట్ చేయవలసిన అవసరము ఉన్నది. ఇవి యూజీసీ యొక్క రెగ్యులేషన్లలో ఉన్నాయి.
2. విద్యార్థుల కాంటాక్ట్ వివరములను ఈ వాంగ్మూలము నుంచి సేకరించి మరియు వాటిని ఒక సెంట్రల్ ప్రాంతములో ఎలక్ట్రానిక్ గా స్టోర్ చేయాలి అనేది సుప్రీమ్ కోర్ట్ యొక్క ఆర్డర్.
3. ఇప్పటివరకు ప్రతి కళాశాల అలాంటి సమాచారమును సేకరించింది. కానీ అది ఇప్పటివరకు ఒక సెంట్రల్ ప్రాంతములో స్టోర్ చేయబడి లేదు. కానీ ఈ సంవత్సరము రాగింగ్ వ్యతిరేక వాంగ్మూలములను సేకరించడము కొరకు రాగింగ్ వ్యతిరేక కార్యక్రమము ఒక ఆన్ లైన్ పద్ధతిగా అభివృద్ధి చేయబడింది. తత్ఫలితముగా కళాశాల యాజమాన్యము కళాశాల యాజమాన్యము సమాచారమును ప్రత్యేకముగా సేకరించడము మరియు కంపైల్ చేయవలసిన అవసరము లేదు. దీనివలన చాలా శక్తి మరియు సమయము ఆదా అవుతాయి.

## ఎలా?

4. ఇది మూడు స్టెప్ లను కలిగి ఉన్న ఒక సింపుల్ పద్ధతి
   - 1 వ స్టెప్: www.ANTIRAGGING.in లోకి లేదా www.AMANMOVEMENT.org లాగ్ ఆన్ అవ్వండి. ఆన్ లైన్ లిఖిత వాంగ్మూలము అని పిలవబడే బటన్ పైన కాల్ చేయండి.
   - 2 వ స్టెప్: కావలసిన విధముగా సమాచారమును నింపండి మరియు ఫామ్ ను సబ్మిట్ చేయండి.
   - 3 వ స్టెప్: అది విజయవంతముగా పూర్తి చేసిన తరువాత ఈ మెయిల్ ద్వారా మీకు విద్యార్థులు మరియు తల్లితండ్రుల వాంగ్మూలములు వస్తాయి.

5. మీకు ఒక ఈ మెయిల్ అడ్రస్ కనుక లేక పోయినట్లు అయితే లాగిన్ అవ్వడమునకు ముందుగా ఒక మెయిల్ ఐడి ను క్రియేట్ చేసుకోండి. మీ తల్లితండ్రులకు ఒక ఈ మెయిల్/ మొబైల్/లాండ్ లైన్ కనుక లేక పోయినట్లు అయితే భయపడకండి. మీరు స్నేహితుల లేదా బంధువుల యొక్క మెయిల్ ఐడి లేదా ఫోన్ నంబర్లను కూడా ఇవ్వవచ్చు. మీరు దిగులు పడవలసిన విషయము

ఏమీ లేదు. మీ ఫామ్ ను నింపడములో మీరు ఏమైనా తప్పు చేసినట్లు అయితే మీరు మరలా ఫ్రెష్ గా మొదలు పెట్టవచ్చు మరియు సమాచారమును మరలా నింపవచ్చు. ఇది ఏ సమస్యా లేని ఒక తేలికైన పద్ధతి.